సంపుటి - 5 ఆగస్టు-2021 సంచిక-2

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం........................................3

విశ్వాసం ....................................................6

శోధన.........................................................8

బైబిల్ దర్శనం .............................................9

పునీత ఆగ్నేసమ్మ ........................................11

మిర్యాము ...................................................13

శుభవచనం బైబిల్ క్విజ్.................................15

ఇంద్రధనుస్సు...............................................17


ఏంజెల్స్ కార్నర్.............................................18



యువస్పందన...............................................19

బైబిల్ దృశ్యమాలిక.......................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.....................23






**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో
ఫాదర్ యోహాన్
సిస్టర్ హృదయ ASMI
సిస్టర్ క్రిస్టీన CMC
Mr. M. సత్యం
Mr. J. లూర్థు స్వామి
Mrs. K. శ్రీలత

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadilabad@gmail.com

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

"యావే నా బలము, నా కీర్తనము ఆయనయే

నా రక్షకుడు, యావే నా దేవుడు, ఆయనను

స్తుతింతును. యావే నా పితరుల దేవుడు,

ఆయనను శ్లాఘింతును. యావే యుద్ధ శూరుడు,

ఆయన పేరు ప్రభువు".

(నిర్గమకాండము 15, 2-3)

ఏప్రిల్ నెల

శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి

ఎన్. జేసు మరియమ్మ, నిర్మల్

రెండవ బహుమతి

జి. సహదేవ్, భట్వాన్‌పల్లి

మూడవ బహుమతి

సిస్టర్ లిన్సి SDV, రేపల్లివాడ

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

ఏప్రిల్ నెల

ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి

ఎమ్. పీటర్, సాలిగాం

రెండవ బహుమతి

జే. ప్రేరణ, బలాజీ అనుకోడ

మూడవ బహుమతి

ఆర్. రిషిత్, ఆదిలాబాద్

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

# తండ్రి గారి సందేశం....



## యేసు చేయని ప్రార్థన

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

పరిశుద్ధ గ్రంథంలో యేసు చేయ గలిగినప్పటికీ చేయని ప్రార్థన ఒకటి ఉంది. ఇది మనకు ఆశ్చర్యమనిపించవచ్చు. కానీ ఆ సంఘటన మనకు ఒక గొప్ప పాఠమును నేర్పిస్తుంది. దానిని గూర్చి మనం కొద్దిగా ధ్యానిద్దాం.

**"నేను తండ్రిని ప్రార్థింపలేననుకొంటివా? ప్రార్థించిన ఈ క్షణమున ఆయన పండ్రెండు దళముల కంటె ఎక్కువమంది దూతలను పంపడా? (మత్తయి 26,53).**

పాస్కాను భుజించినప్పుడు మరియు దివ్య సంస్కారమును స్థాపించినప్పుడు, యేసు తన అపోస్తలులతో ప్రార్థించాడు (మత్తయి 26,26-27). ఆయన తన అపోస్తలులతో సంభాషించిన వీడ్కోలు సంభాషణలలో (యోహాను 14-16 అధ్యాయాలు) వారు ప్రార్థించాలని ఆయన వారిని ప్రోత్సహించాడు. ఆయన వారితో "తండ్రి కుమారుని యందు మహిమ పరుప బడుటకు మీరు నా పేరిట ఏమి అడిగినను చేసెదను" (యోహాను 14,13) అని అన్నాడు. "ఆనాడు మీరు నన్ను ఏమియు అడుగరు. నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు తండ్రిని నా పేరిట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించును" (యోహాను 16,23) అని ప్రార్థన యొక్క గొప్పతనాన్ని నేర్పించాడు. ఆయన వారి సమక్షములో మహా ప్రధాన యాజకుని ప్రార్థన చేశాడు (యోహాను 17,1-26). ఆయన ఉద్వేగముతో తన తండ్రిని వేడుకొంటూ గొప్ప అపేక్షతో గెత్సమని తోటలో ప్రార్థించాడు (మత్తయి 26,39-46).

ప్రార్థన ముగిసిన తరువాత తనను పట్టుకొనవలెనని సాయుధులై వచ్చిన వారిని కలుసుకొనుటకు యేసు ముందుకు వచ్చాడు. ఆయన తనను తాను వారికి అప్పగించుకొనుచు, ఆయన చేయవలెనని ఆశించిన ప్రార్థన ఒకటున్నది. దానిని ఆయన వారికి స్పష్టము చేశాడు. సైన్య సమూహము ఆయనను పట్టుకొని బంధించినప్పుడు, పేతురు తన కత్తిని దూశాడు. మల్కూసు అను పేరు గల ఒకని చెవిని తెగనరికాడు. అటువంటి దౌర్జన్యమును ఆపవలసినదిగా యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించి మల్కూసు చెవిని బాగుచేశాడు. అప్పుడు యేసు పేతురుతో "నీ కత్తిని ఒరలో పెట్టుము. తండ్రి నాకు ఇచ్చిన శ్రమల పాత్రను నేను పానము చేయవలదా?" అనెను (యోహాను 18,11). **"నేను నా తండ్రిని ప్రార్థింపలేననుకొంటివా? ప్రార్థించిన ఈ క్షణమున ఆయన పండ్రెండు దళముల కంటె ఎక్కువమంది దూతలను పంపడా?" (మత్తయి 26,53)** అని అన్నాడు.

తనను విడిపించుటకు పరలోక దూతల సైన్యసమూహమును పంపవలెనని యేసు తన తండ్రిని అడుగవచ్చు, కానీ ఆయన అలా ప్రార్థించలేదు. ఆయన ఆజ్ఞాపించినంతలోనే పరలోక సైన్యసమూహము వచ్చే ఆదేశమివ్వగల అపరిమితమైన శక్తి కలిగిన వాడు మన రక్షకుడు. ఒక్క పిలుపునిచ్చినంతలోనే ఆయన

యొద్దకు పరుగెత్తుకొని వచ్చుటకు దూతల సర్వసైన్యసమూహము సర్వశక్తిమంతమైన దేవుని సింహాసనము యెదుట సంసిద్ధముగా ఉంది. అలాగైతే ఆయన ఎందుకు ప్రార్థించలేదు? ఆయన వారిని ఎందుకు పిలువలేదు? యేసు హృదయములో ఏముందో తెలుసుకోవడమే ఈ ప్రశ్నకు జవాబు.

**1. విధేయతగల ఆయన హృదయము ఆయనను ఆ ప్రార్థనను చేయనీయలేదు.** తన తండ్రి చిత్తమును నెరవేర్చాలి అని తన హృదయములో దృఢముగా నిశ్చయించుకొన్న యేసు వేదనతో ప్రార్థన చేయుటలో రాత్రంతా గడిపాడు. కనీసము మూడుసార్లు, "నా ఇష్టము కాదు, నీ చిత్తమే నెరవేరనిమ్ము" అని తన తండ్రితో చెప్పాడు (మత్తయి 26,39). "ఆయన అన్ని విధముల మానవమాత్రుడై ఉండి, అంత కంటె వినయముగలవాడై, మరణము వరకును, సిలువపై మరణము వరకును, విధేయుడాయెను" (ఫిలిప్పీ 2,8). తన తండ్రి రక్షణ ప్రణాళిక నెరవేరాలంటే ఆ ప్రార్థన చేయకూడదని యేసుకు తెలుసు. కాబట్టే ఆయన ఆ ప్రార్థన చేయలేదు.

**2. ఆయన ఆ ప్రార్థన చేయుటకు నీతిమంతమైన ఆయన హృయము ఆయనను అనుమతించలేదు.** తన గొప్ప బలియాగము ద్వారా దేవుని నీతిని ప్రకటించుటకు యేసు ప్రభు ఈ లోకానికి వచ్చాడు. "తాను నీతి మంతుడననియు, యేసు నందు విశ్వాసము గల వానిని నీతిమంతునిగా చేయుదుననియు నిరూపించుటకు దేవుడు ఇట్లు చేసెను" (రోమీ 3,26). ఆయన పాప దోషమును సిలువ ద్వారా సంధించాడు. దేవుని పరిపూర్ణమైన కుమారుడుగా, "క్రీస్తు పాపరహితుడు. కాని, దేవుడు మన నిమిత్తమై ఆయనను పాపముగ చేసెను. ఏలయన, ఆయనతో ఏకమగుటవలన, మనము దేవుని నీతిగ రూపొందవలెనని అట్లు చేసెను" (కొరింతీ 5,21). ఏదేను తోటలో తొలి పాపము చేయబడినది మొదలుకొని సిలువ వరకు, ఒక విధముగా, పాపము ఈ లోకమును ఏలింది. ప్రభు యేసు రక్తము చిందింపబడుటతో, దేవుని నీతి వలన కృప ఈ లోకంలో విస్తరించుచున్నది. విధేయతతో కూడిన విశ్వాసము ద్వారా క్రీస్తు నొద్దకు వచ్చు ప్రతి వాని పాపములు క్షమింపబడుతాయి. మన యేసు ప్రభు నీతిమంతుడైనవాడు. అందుకే ఈ సంఘర్షణలో నుండి కాపాడి సంరక్షించుటకు దేవుడు తన దూతలను పంపాలని ఆయన ప్రార్థించలేక పోయాడు. ఆయన అటువంటి ప్రార్థన చేయకుండునట్లు ఆయన నీతి ఆయనను నిరోధించింది.

**3. ప్రేమగల ఆయన హృదయము ఆయనను ఆ ప్రార్థన చేయనీయలేదు.** ఆయన తన మరణము ద్వారా మనకు తండ్రి ప్రేమను కనపరచుటకు వచ్చాడు. ఆ ప్రేమయే ఆయన తనను తన కంటె మనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చునట్లు చేసింది. "కాని పాపాత్ములమై ఉన్నప్పుడే క్రీస్తు మన కొరకై మరణించెను గదా! ఇట్లు దేవుడు మనపై తనకు ఉన్న ప్రేమను చూపుతున్నాడు" (రోమీ 5,8). సైనికులను, ప్రధాన యాజకులను యేసు సమీపించడం మనము గమనించినప్పుడు, "తన స్నేహితుని కొరకు తన ప్రాణమును ధారపోయు వాని కంటె ఎక్కువ ప్రేమకలవాడు ఎవడును లేడు" (యోహాను 15,13) అనే వాక్యం గుర్తుకువస్తుంది.

యేసు సహింపశక్యము కాని వేదనతో సిలువపై వ్రేలాడుచుండినప్పుడు ఆయనను విమర్శిస్తూ "నీవు దేవుని కుమారుడవైతే సిలువ మీద నుండి దిగుము" (మత్తయి 27,40) అని అన్నారు. "ఇతను ఇతరులను రక్షించెను గాని, తనను తాను రక్షించుకొన లేడాయెను. ఇతడు ఇస్రాయేలీయుల రాజు గదా! ఇపుడు సిలువ నుండి దిగి రానిమ్ము, అపుడు మేము

విశ్వసింతుము" అని హేళన చేసారు. "ఇతడు దేవుని నమ్మెను. 'నేను దేవుని కుమారుడను' అని చెప్పెను. కనుక దేవుని కిష్టమైన, ఇతనిని ఇప్పుడు రక్షింపనిమ్ము" అని అన్నారు (మత్తయి 27,42-43). ఈ సిలువ మరణ శ్రమ దైవసంకల్పము ప్రకారము లోక రక్షణార్థమైన పాపపరిహారార్థ యాగబలిగా నియమించబడినదని తెలిసిన యేసు ప్రభు దానిని అనుభవించుటకే ఇష్టపడ్డాడు. ఆయనను విడిపించుమని తండ్రిని ఏ క్షణములోనైనా ఆయన అడిగియుండగలడు. అప్పుడు తండ్రి అందుకు అవసరమైన సముచిత ఏర్పాటు చేసేవాడు. దేవుడు చేయవలసినదెల్లా కలువరి గిరి వైపు అలా ఒక్కసారి చూస్తే, అప్పుడు సిలువ మరణము సంపూర్తిగా స్తంభించిపోయేదే. కాని, యేసు తన విడుదల కొరకు ప్రార్థించలేదు. మన ప్రభువు శ్రమయను అగ్ని గుండము గుండా వెళ్ళడానికి, మనలను రక్షించడానికి దృఢసంకల్పముగలవాడై ఉన్నాడన్నది సత్యం.

ప్రియ సహోదరీ సహోదరులారా! యేసు ప్రభు తన కంటే ఎక్కువగా దేవుని చిత్తానికి ప్రాధాన్యమిచ్చాడు. మన జీవితంలో కూడా ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు వచ్చినప్పుడు మనము కూడా మన జీవితాన్ని, మన కుటుంబాన్ని దేవుని చిత్తానికి లోబడి ముందుకు సాగేలా వాటిని ఎదుర్కుందాం. మనం అనుభవించే బాధలు, శ్రమలు క్షణకాలం పాటు ఉండే ఓటమి అని తెలుసుకొని దాని తర్వాత దేవుడు మన కొరకు ఒక గొప్ప విజయాన్ని సిద్ధ పరచాడన్న గొప్ప నిరీక్షణతో విశ్వాస జీవితంలో ముందుకు సాగుదాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి

**బిషప్ ప్రిన్స్ అంతోని**

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

## ధ్యాన కేంద్ర నిర్మాణము కొరకు ప్రార్థన

ప్రభువా, నీ నామ మహిమ కొరకు మరియు ఆదిలాబాద్ గురుపీఠంలో సువార్త వ్యాప్తి కొరకు నిర్మించబడుతున్న ధ్యానకేంద్రాన్ని ఆశీర్వదించండి. ఎటువంటి ఆటంకములు లేకుండా దానిని సకాలంలో పూర్తి చేయుటకు తద్వారా మీ సువార్తను ప్రకటించుటకు మాకు అనుగ్రహం దయచేయమని ప్రార్థించుచున్నాము. ఆమెన్.



# విశ్వాసం

1. మరియొక కారణము వలన కూడ మేము సర్వదా దేవునకు కృతజ్ఞతలను అర్పింతుము. దేవుని వాక్కును మేము మీకు తీసికొని వచ్చినపుడు, మీరు దానిని మానవుని సందేశముగా కాక దేవుని సందేశముగ గ్రహించితిరి. వాస్తవముగా విశ్వాసులై మీ యందును ఆ వాక్కు దైవ కార్యసిద్ధి జరుపుచున్నది. (1తెస్స 2,13)
2. కనుకనే సర్వ మానవులకును, అందును విశేషించి, విశ్వాసము కల వారికిని, రక్షకుడగు సజీవ దేవుని యందు మన నమ్మికను నిలిపి వుంచుకొని ప్రయాస పడుచు గట్టి కృషి చేయుచున్నాము. (1 తిమోతి 4,10).
3. విశ్వాస రహితుడగు ఏ మానవుడును దేవుని సంతోష పెట్ట లేడు. దేవుని చేరవచ్చు ప్రతి వ్యక్తి, దేవుడు ఉన్నాడనియు, తన కొరకై వెదకు వారికి ఆయన ప్రతిఫల మిచ్చునని విశ్వసింపవలెను. (హెబ్రీ 11,6)
4. కాని ప్రభువును నమ్మిన వారు నూత్న బలమును పొందుదురు. వారు పక్షి రాజు వలె రెక్కలు చాచి పై కెగురుదురు. అలసట లేక పరుగెత్తుదురు. బడలిక లేక నడక సాగింతురు. (యెషయా 40, 31)
5. ఆయనను విశ్వసించు వాడు ఖండింపబడడు. విశ్వసింపని వాడు ఖండింపబడియే ఉన్నాడు. ఏలయన, దేవుని ఏకైక కుమారుని నామమున అతడు విశ్వాసముంచ లేదు. (యోహాను 3,18)
6. "మేము ఇపుడు నీ మాటలను బట్టి విశ్వసించుటలేదు. మేము స్వయముగా ఆయన ఉపదేశమును వింటిమి. వాస్తవముగ ఆయన లోక రక్షకుడని మాకు తెలియును" అని వారు ఆమెతో చెప్పిరి. (యోహాను 4,42)
7. కాని, నేను వానిని నెరవేర్చుచున్న యెడల, మీరు నన్ను నమ్మకపోయినను, నా పనుల నైనను నమ్ముడు. తండ్రి నా యందును, నేను తండ్రి యందును ఉన్నామని మీరు గ్రహింతురు. (యోహాను 10,38)
8. యేసు వారితో ''మీ హృదయమును కలవర పడనీయకుడు. దేవుని విశ్వసింపుడు. నన్నును విశ్వసింపుడు. (యోహాను 14,1)

9. అపుడు యేసు తోమాతో "నీ వ్రేలు ఇక్కడ ఉంచుము. నా చేతులు చూడుము. నీ చేయి చాచి నా ప్రక్కలో ఉంచుము. అవిశ్వాసివి కాక, విశ్వాసివై ఉండుము" అని చెప్పెను. (యోహాను 20,27)

10. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని విశ్వసించుటకును, ఈ విశ్వాసము ద్వారా ఆయన నామమున మీరు జీవము పొందుటకును ఇవి వ్రాయబడినవి. (యోహాను 20,31)

11. "కాలము సంపూర్ణమైనది. దేవుని రాజ్యము సమీపించినది. హృదయ పరివర్తనము చెంది, సువార్తను విశ్వసింపుడు" అని దేవుని సువార్తను ప్రకటించెను. (మార్కు 1,15)

12. కనుక మీరు ప్రార్థింపుడు. ప్రార్థనలో మీరు దేనినైన అడిగినను దానిని మీరు తప్పక పొందుదురు. అని విశ్వసింపుడు. (మార్కు 11,24)

13. మీకు విశ్వాసమున్న యెడల మీరు ప్రార్థనలో ఏమి అడిగినను దానిని పొందుదురు అనెను. (మత్తయి 21,22)

14. ప్రభువు మోషేతో "వీరు ఇంకను ఎంతకాలము నన్ను నిరాకరింతురు? నేను చేసిన అద్భుత కార్యములను కన్నులార జూచియు ఎంతకాలమని విశ్వసించక నన్ను ఉపేక్షచేయుదురు? (సంఖ్యా కాండము 14,11)

15. కనుక వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన వాక్కు వలన కలుగును. (రోమీ 10,17)

16. మరునాటి ఉదయము వారెల్లరును పెందలకడనే లేచి తెకోవా ఎడారికెళ్లిరి. ఆ ప్రజలు పయనమగుచుండగా యెహోషాఫాత్తు "యూదీయులారా! యెరూషలేము పౌరులారా! మన దేవుడైన ప్రభువును నమ్మినచో మీకెట్టి ఆపదయు కలుగదు. ప్రభువు ప్రవక్తల సందేశమును నమ్ముడు. మీకు విజయమును సిద్ధించునని" నుడివెను. (2 రాజుల దినచర్య 20, 20)

17. ఏలయన, మనము దృష్టి వలన గాక, విశ్వాసము వలన నడుచుకొను చున్నాము. (2 కొరంతీ 5,7)

18. అతడు దేవుని వాగ్దానమును అనుమానింప లేదు. దేవుని స్తుతించి తన విశ్వాసము నందు దృఢపడెను. (రోమీ 4,20)

19. నేను మంచి పోరాటమును పోరాడితిని. నా పరుగును ముగించితిని. విశ్వాసమును నిలుపు కొంటిని. (2 తిమోతి 4,7)

20. జాగరూకులై ఉండుడు. విశ్వాసమున దృఢముగ ఉండుడు. ధైర్యము కలిగి బలవంతులై ఉండుడు. (1 కొరంతీ 16,13)

21. మీ విశ్వాసము దృఢమైనదే. కనుక మీరు ఫలానిది విశ్వసింప వలెనని మేము ఆజ్ఞాపించుటలేదు. పైగా మేము మీ సంతోషము కొరకే మీతో సహకరించు చున్నాము. (2 కొరంతీ 1,24)


22. కనుకనే మనము ఎల్లప్పుడును సంపూర్ణ ధైర్యముతో ఉన్నాము. ఈ దేహమున మనము ఉన్నంత కాలమును, దైవ నివాసమునకు మనము దూరస్థులమే. (2 కొరంతీ 5,6)

23. మీరు యుగాంతమున ప్రకటింపబడెడి రక్షణకై దైవ శక్తిచే విశ్వాసము ద్వారా కాపాడబడుచున్నారు. కనుక అవి మీ కొరకే. (1 పేతురు 1,5)

24. మీరు ఆయనను చూడక పోయినను ఆయనను ప్రేమించు చున్నారు. ఇప్పుడు ఆయనను కన్నులారా చూడకయే విశ్వసించు చున్నారు. వర్ణనాతీతమగు మహానందమును మీరు అనుభవించు చున్నారు. ఏలన, మీ విశ్వాసమునకు ఫలితముగ మీ ఆత్మ రక్షణను మీరు పొందుచున్నారు. (1 పేతురు 1,8)

25. "నేను ఒక అమూల్యమగు శిలను ఎన్నుకొంటిని, దానిని సియోనులో మూల రాయిగ స్థాపించుచున్నాను. ఆయనను విశ్వసించువాడు ఎన్నిటికిని సిగ్గుపడడు" అని పరిశుద్ధ గ్రంథము తెలుపుచున్నది.
(1 పేతురు 2,6)

26. దృఢ విశ్వాసులై వానిని ఎదిరింపుడు. ప్రపంచ వ్యాప్తముగ ఉన్న మీ తోటి విశ్వాసులును ఇట్టి బాధలనే అనుభవించు చున్నారని మీకు తెలియును గదా!
(1 పేతురు 5,9)



# శోధన


**(గత సంచిక తరువాయి భాగం)**

యేసు ప్రభు గొప్పతనం తాను 33 1/2 సంవత్సరాలు ఈ భూమి మీద జీవించడానికి తన దైవత్వాన్ని వాడనే వాడలేదు. తన దైవత్వాన్ని, దైవశక్తి కేవలం ఇతరుల కోసం ఆయన వాడారు. చనిపోయిన వారిని లేపడానికి, స్వస్థపరచడానికి, ఇతరులు దేవుని నమ్మడానికి కొన్ని అద్భుత కార్యాలు చేయడానికి వాడారే తప్ప ఆయన ఎప్పుడూ తన కోసం దైవత్వాన్ని వినియోగించుకోలేదు. చాలా సార్లు మనకున్న శక్తి సామర్థ్యాలను, టాలెంట్‌ని మనం ప్రదర్శనకు పెడతాం. ఎందుకని ఏదైనా ఒక వస్తువు కొనగానే ఫేస్‌బుక్‌లో పెట్టుకుంటాం? ఎందుకని మనం బైక్ మీద కూర్చొని ఆ ఫోటోని ఫేస్‌బుక్‌లో పెట్టుకుంటాం? అదే ప్రదర్శన! అంటే సెల్ఫీ! కాని యేసు ప్రభు ఎప్పుడూ అలా చేయలేదు. శోధన అహాన్ని రెచ్చగొడుతుంది. కొన్ని సార్లు ఆరాధించే సందర్భంలో కూడా శోధన వస్తుంది. ఎందుకంటే ఆరాధన అంటే సైతానుకు ససేమీరా గిట్టదు. అందుకనే దేవుని కంటే ప్రదర్శన ఎక్కువ కనబడుతుంది. అహాన్ని రెచ్చగొట్టి మనల్ని శోధనలో పడేయడానికి సైతాను ఎవరిని వదిలిపెట్టదు. యేసు ప్రభునే వదిలి పెట్టలేదు. కాని యేసు ప్రభువు శోధనను జయించారు.

ఆ శోధనలో మనం పడిపోయామంటే జీవితంలో చాలా నష్టపోతాం! ఎప్పుడైతే మనం మన అహానికి లొంగిపోతామో, మన కళ్ళు మూసుకుపోతాయి. అహంభావులు తమను తామే ఆరాధించుకునే వాళ్ళు. దేవుని బిడ్డలమైన మనం అహాన్ని దేవుని పాదాల వద్ద పెట్టాలి.

లూర్థుస్వామి, బెల్లంపల్లి

**(తరువాయి భాగం వచ్చే సంచికలో)**




## క్రీస్తుపట్ల వ్యతిరేకత 11-12 అధ్యాయాలు

క్రీస్తుపట్ల వ్యతిరేకత

11-12 అధ్యాయాల్లో క్రీస్తుపట్ల వ్యతిరేకతను సూచించే అంశాలు వస్తాయి. మొదట స్నాపక యోహాను తన శిష్యులను పంపి రాబోయే మెస్సీయావి నీవేనా అని అడిగించాడు (11,3). అతడు పాపులను శిక్షించే మెస్సియాను గూర్చి ఊహించుకొన్నాడు. కాని క్రీస్తు పాపులపట్ల కరుణ చూపుతున్నాడు. కనుక అతడు క్రీస్తుని గూర్చి సందేహించాడు.

పరిస్యయులు క్రీస్తుతో ఘర్షణకు దిగారు. శిష్యులు విశ్రాంతి దినాన గోదుమ వెన్నులు త్రుంచి తినగా, అది ధర్మశాస్త్ర నియమాలకు వ్యతిరేకమన్నారు. ప్రభువు విశ్రాంతి దినాన ఊచచేతివానికి ఆరోగ్యం దయచేసాడు. దాన్ని కూడ పరిస్యయులు తప్పుపట్టారు. క్రీస్తుని చంపగోరారు - 12,14. ప్రభువు పిశాచగ్రస్తునికి స్వస్థత చేకూర్చాడు. దయ్యం సహాయంతోనే పిశాచాలను వెళ్ళగొడుతున్నాడని పరిసయ్యులు నిందించారు. ఇంకా నీవు మెస్సియా అనడానికి ఓ అద్భుతాన్ని చూపించు అని పరిస్యయులు అడిగారు. వారికి అతనిపట్ల విశ్వాసం లేదు. కనుక క్రీస్తు ఏ అద్భుతాన్ని చేసి చూపించలేదు. ఇవన్నీ కూడా యూద నాయకులు క్రీస్తుతో ఘర్షణపడిన సంఘటనలు.

ఈ భాగంలో ముఖ్యమైన ఇతర సంఘటనలు కూడ రెండున్నాయి. 11,25-30 వచనాలు తండ్రికి కుమారునకి గల దగ్గరి సంబంధాన్ని వర్ణిస్తాయి. తండ్రీ కుమారులు మాత్రమే ఒకరినొకరు పరిపూర్ణంగా ఎరిగి ఉంటారు. కుమారుడు మనలను తండ్రి దగ్గరికి చేరుస్తాడు. అలాగే తండ్రి మనలను కుమారుని చెంతకు చేరుస్తాడు. క్రీస్తు కుటుంబానికి చెంది ఉండాలంటే

అతనితో శారీరక బంధుత్వం చాలదు. దేవుని చిత్త ప్రకారం జీవించేవారు ఆజ్ఞలు పాటించేవారు మాత్రమే అతని కుటుంబానికి చెందుతారు (12,46-50).

**క్రీస్తు ఉపమానాలు (13వ అధ్యాయం)**

ఈ పుస్తకంలోని ఐదు ప్రసంగాల్లో ఇది మూడవది. క్రీస్తు బోధలనగానే మనకు మొదట అతని ఉపమానాలు గుర్తుకువస్తాయి. ప్రభువు ప్రధానంగా ఉపమానాలతో బోధించాడు. ఈ అధ్యాయంలో ఏడు ఉపమానాలు ఉన్నాయి. ఇవన్నీ దైవరాజ్య స్వభావాన్ని తెలియజేసేవే.

విత్తువాని ఉపమానం భావం ఇది. - విత్తనాలు అన్ని ఆటంకాలనెదుర్కొని పంటనిచ్చాయి. అలాగే దైవ రాజ్యంకూడ అన్ని ఆటంకాలనెదుర్కొని వృద్ధిలోకి వస్తుంది. ఇంకా, నాల్గు రకాల నేలలు నాల్గు ఫలితాలు ఇచ్చాయి. వినేవారి హృదయాలను బట్టి క్రీస్తు బోధలు భిన్న భిన్న ఫలితాలనిస్తాయి.

గోదుమలు కలుపు గింజలు, లాగుడు వల అనే రెండు ఉపమానాల భావం ఒకటే. - దైవరాజ్యంలో మంచివారు, చెడ్డవారు కూడా ఉంటారు. న్యాయనిర్ణయ దినాన దేవుడు చెడ్డవారిని వేరుపరచి వారికి శిక్ష విధిస్తాడు. అప్పటిదాక మనం ఓపికతో వేచి ఉండాలి.

ఆవగింజ పెరిగి పెద్ద చెట్టయిన్నట్లే దైవరాజ్యం కూడా క్రమేణ పెరుగుతుంది.

పులిపిడి ద్రవ్యం రొట్టెల పిండిలో మార్పు తెచ్చింది. అది పొంగేలా చేసింది. దైవరాజ్యం కూడా నరుల జీవితంలో మార్పు తెస్తుంది.

దాచబడిన ధనం, ఆణిముత్యం దైవరాజ్యాన్నే సూచిస్తాయి. భక్తులు తమకున్నవన్నీ వదులుకొని దైవరాజ్యాన్ని సంపాదించుకోవాలి. దానికి అన్నిటికంటె ఎక్కువ విలువనివ్వాలి. మన ఆణిముత్యం, దాచబడిన ధనం క్రీస్తు. మనం క్రీస్తు కొరకు అన్నీ విడనాడాలి. దేని కొరకు కూడా అతన్ని విడనాడకూడదు. అతడే మన సర్వస్వం. క్రీస్తు ఉపమానాలు మన హృదయాన్ని కదిలిస్తాయి. మనం ఆ ఉపమానాలను జాగ్రత్తగా మననం చేసికొని వాటిని మన ప్రార్థనకు వాడుకోవాలి.

సశేషం....

---

**"జనులారా! మీరెల్లవేళల ప్రభువును నమ్ముడు మీ గోడులు అతనికి విన్నవించుకొనుడు మనకు ఆశ్రయణీయుడు ఆయనే."**

**(కీర్తన 62,8)**





## రోమ్‌నగర పునీత ఆగ్నేసమ్మ
## పరిశుద్ధ బాలిక, పన్నెండేళ్ల సువార్త సాక్షి, కన్యలు, స్కౌటుబాలికల పాలక పునీతురాలు
## క్రీ॥శ॥ 246-258

శ్రీసభ తన ప్రారంభం నుండి పునీత ఆగ్నేసమ్మ గారిని సమున్నతంగా గౌరవిస్తుంది. వీరు అతి చిన్న ప్రాయంలో వారి పద్రెండవ ఏట వేదసాక్షిగా స్వర్గప్రాప్తినొందారు. పవిత్రతకు మారుపేరైన ఆగ్నేసమ్మ గారు అన్నికాలాలకు మాతృక చూపే విశిష్టబాలిక.

పునీత ఆగ్నేసమ్మ గారు ఇటలీదేశంలోని రోమునగరంలో క్రీ॥శ॥ 246లో ఒక ధనిక క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. ఒకే ఒక బిడ్డ కావడంతో ఆగ్నేసమ్మ గారిని తల్లిదండ్రులు అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. ఆగ్నేస్ అంటే లాటిన్ భాషలో గొఱ్ఱెపిల్ల అని అర్థం. ఆగ్నేస్ గారి తల్లిదండ్రులు మరో అమ్మాయిని కూడ పెంచుకున్నారు. ఆగ్నేస్‌గారి ప్రేమసోదరి అయిన ఈమె పేరు పునీత ఎమిరెన్సియాన గారు. ఆ రోజుల్లో రోము సామ్రాజ్యంలో క్రైస్తవ మతం అప్పుడప్పుడే వ్యాప్తి చెందుతోంది. అంతేగాక ఇతర దేశాల్లో కూడా ఎంతోమంది క్రైస్తవులుగా మారిపోతున్నారు. రోమా గవర్నరు మాత్రం క్రైస్తవుడుకాడు. అంచేత బాగా వ్యాపించిపోతున్న క్రైస్తవ మతం పట్ల అతనికి అసూయ కలిగింది. క్రీస్తు సువార్త వలన స్త్రీ పురుషుల సమానత్వం, సమాన గౌరవం గల సమాజం అంగీకరించాల్సిన పరిస్థితి వచ్చింది. అందువల్ల పురుషాధిక్యతను అనుసరించే యూదులు, అన్యులు క్రీస్తు పేరు చెపితే కోపోద్రిక్తులు అవుతున్నారు. ఇందుమూలన దియోక్లేషియన్ రాజు క్రైస్తవులను బంధించి చంపించేవాడు.

ఒక రోజు ఆగ్నేసమ్మ గారిని భటులు పట్టుకొని గవర్నరు దగ్గరకు తీసుకెళ్లారు. గవర్నరు ఆగ్నేసమ్మ గారిని చూసి “ఆగ్నేస్! నీ ముఖం చాలా అందంగా ఉంది. నీవు అంగీకరిస్తే మా ఇంటికి తీసుకువెళ్తాను. అక్కడే ఉందువుగాని. నీకు మంచి బట్టలు, విలువైన ఆభరణాలు ఇస్తాను” అని ఆశపెట్టాడు. ఆయన మాటలకు ఆగ్నేసమ్మ గారు చాలా సంతోషించారు. ఇక గవర్నరు తనను చంపేయడనుకున్నారు.

“అయితే నీకు ఇంకో విషయం చెప్తున్నాను. మా ఇంట్లో క్రైస్తవులు ఉండటానికి వీలులేదు. నీవు క్రైస్తవ మతం విడిచి పెడితేనే మా ఇంటికి తీసుకెళ్తాను” అన్నాడు గవర్నరు. ఆ మాటలు విన్న ఆగ్నేసమ్మ గారి గుండె ఝల్లుమంది. వెంటనే “నాకే మీరేమి ఇవ్వనక్కరలేదు. నన్ను మీ ఇంటికి తీసుకువెళ్లపోయినా పర్వాలేదు. ఎట్టి పరిస్థితుల్లోను నేను క్రైస్తవమతాన్ని విడిచిపెట్టను” అని ధైర్యంగా సమాధానం చెప్పారు. “అలాగైతే భటులు నిన్ను చెరసాలకు తీసుకొని పోయి కత్తులతో ఈటెలతో పొడిచి పొడిచి చంపుతారు అని గవర్నర్ బెదిరించారు. అందుకు ఆగ్నేసమ్మ భయపడలేదు.

గవర్నరు ఆజ్ఞ ప్రకారం బాలికలు అధికంగా కాపాడుకునే పరిశుద్ధతను చెరిపించాలని ఆగ్నేసమ్మ గారిని ఒక నీతిమాలిన వ్యభిచార గృహానికి తరలించారు. క్రీస్తు నామ జపంతో ఆగ్నేసమ్మ ఆ పాపపు ప్రదేశంలో నిలబడాల్సి వచ్చింది. ఒక యువకుడు ఆమె చెంతకువచ్చి కామంతో అలాదృష్టి సారించి చేయివేయబోగానే అతడి కంటి చూపు కనుమరుగైంది. బిగ్గరగా ఏడుస్తూ అంగలార్చాడు. అక్కడి వారంతా భయకంపితులయ్యారు. ఈ విషయం గవర్నరుకు తెలుపబడింది. ఎంతో భవిష్యత్తుగల ధనవంతుడు అందగాడైన యువకుని అంధుని చేసినందుకు కూడ శిక్ష పడాలని మరణదండన విధించాడు గవర్నరు. రోము నగర గవర్నరు కుమారుడైన ప్రోకాపు అందాల ఆగ్నేసమ్మను వివాహమాడ కోరాడు. అందుకు ఆగ్నేసమ్మ అంగీకరించలేదు. ఆగ్నేసమ్మ గారు తన బాల్యంలోనే క్రీస్తుకు అర్పించుకున్నారు. రక్షణ నిచ్చిన క్రీస్తు ప్రేమ నుండి తనను ఏ శక్తి విడదీయ జాలదని ఆ భక్తురాలు ప్రకటించారు.

అగ్ని కూడ ఆగ్నేసమ్మ గారి శరీరాన్ని దహించలేక పోవడంతో భటులు కత్తులతో పొడిచి చంపేశారు. కేవలం తన పేన్నెండేళ్ల ప్రాయంలోనే క్రీ॥శ॥ 258లో వారు క్రీస్తు కోసం ఈ లోకం వీడారు. ఈ విషయం తెలిసిన ఆగ్నేసమ్మ గారి తల్లిదండ్రులు బంధుమిత్రులు బహుగా దుఃఖించారు. ప్రార్థించేందుకు అనుకూలంగా ఉండే స్థలంలో ఆగ్నేసమ్మ గారి భౌతిక కాయాన్ని సమాధి చేశారు. సమాధిపై మిక్కిలి పవిత్ర గొఱ్ఱెపిల్ల అని వ్రాయబడింది. ఆగ్నేసమ్మ గారి గట్టి విశ్వాసం, పరిశుద్ధత, ఆదర్శ జీవితం ఎందరినో ప్రభావితం చేసింది. ఆగ్నేసమ్మ సమాధి వారి తల్లిదండ్రుల నివాస స్థలానికి దగ్గరలోనే ఉంది. రోము నగరానికి కేవలం మైలున్నర దూరంలో నొమెంతానా పట్టణంకు పోవు దారిలో ఉంది. అందరూ వచ్చి సమాధి వద్ద ప్రార్థనలు చేయడం మొదలు పెట్టారు. ఆగ్నేసమ్మ గారు చనిపోయిన ఎనిమిదో రోజున ఆగ్నేసమ్మ గారి తల్లిదండ్రులు బంధువులు ధైర్యం చేసి అర్థరాత్రిలో ఆమె సమాధి దగ్గరకు వెళ్లి ప్రార్థనలు చేస్తున్నారు. అంతలో ప్రకాశవంతమైన వెలుగు వాళ్లను చుట్టుముట్టింది. ఆ వెలుగులో వందలమంది బాలికలు వెండి, బంగారు జరీ వస్త్రాలు ధరించి, తెల్లని గొఱ్ఱెపిల్లలను పట్టుకొని ఉండటం చూశారు. అదేమిటో తెలియక వింతగా చూస్తున్నారు. ఆ బాలికల్లో ఆగ్నేసమ్మ గారు ఉన్నారేమోనని తల్లి ఆశగా చూసింది. తెల్లని గొఱ్ఱెపిల్లను పట్టుకొని ఆగ్నేసమ్మ గారు కనిపించడంతో అందరికీ చెప్పలేనంత ఆనందం కలిగింది.

క్రీ॥శ॥ 324లో గొప్ప క్రైస్తవ భక్తుడైన కాన్‌స్టాంటిన్ ది గ్రేట్ చక్రవర్తి ఆమె సమాధిపై ఒక విశాల దేవాలయాన్ని నిర్మించారు. క్రీ॥శ॥ 630లో హోనోరియస్ జగద్గురువులు ఆ దేవాలయాన్ని మరింతగా విస్తరింపజేసి మనోహరంగా పునర్నిర్మించారు. ప్రాచీన రోము నగర అతి పెద్ద ముత్యంగా ఆ దేవాలయం అలరారుతుంది. పవిత్రతకు, నమ్రతకు, నమ్మికకు ఆదర్శ భక్తి శిఖామణిగా ఆగ్నేసమ్మ గారిని శ్రీ సభ గుర్తించింది. వీరిని తోటమాలీలు తమ పాలక పునీతురాలుగా గౌరవిస్తుంటారు. ప్రతి ఏడాది జనవరి 21వ తేదీన ఆగ్నేసమ్మ గారి పండుగ జరుపబడుతుంది. ఆ రోజున వారి సమాధిగల బృహత్ దేవాలయంలో పవిత్రతకు సూచికలైన రెండు యవ్వన ధవళ గొఱ్ఱెపిల్లల్ని పీఠం వద్ద ప్రత్యేకంగా ఆశీర్వదించి వాటిని కానుకగా పరిశుద్ధ పోపుగారికి బహుమతిగా అందిస్తుంటారు. వాటి నుండి ఉత్పత్తి అయిన ఉన్నితోనే “పాలియం” అనబడు అల్లికను తయారు చేసి పోపుగారు నూతనంగా నియమింపబడిన అగ్రపీఠాధిపతులకు అందజేస్తారు.



# మిర్యాము

మిర్యాము అనే పేరుకు చాలా అర్థాలు ఉన్నాయి. మిర్యాము అనే పేరు "మార్" అనే పదం నుండి ఉద్భవించింది. "మార్" అనే పదానికి "ప్రభుచే ప్రేమింపబడిన వారు లేక ప్రభువు ప్రేమించువారు" అని అర్థం.

మిర్యాము అనే పేరు పాత నిబంధనలో 15 సార్లు కనిపిస్తుంది. "ఆమె తన బిడ్డను మరుగు పరుపలేక పోయెను. కావున, ఆమె ఒక జమ్ము పెట్టెను సంపాదించి దానికి జిగటమన్ను పూసి, తారు వేసెను. ఆ పెట్టెలో బిడ్డనుంచి, దానిని నైలునది నీటి అంచున జమ్ముదుబ్బుల నడుమ ఉంచెను. ఆ శిశువునకు ఏమి జరుగునో చూడ దలచి, వాని సోదరి పెట్టెకు కొంచెము దూరముగా నిలుచుండెను. (నిర్గమ 2,3-4) మిర్యాము బాలుడైన మోషేను గమనిస్తూ నది ఒడ్డున నిలుచుంది. మిర్యాము సమయస్ఫూర్తి మెచ్చుకోదగ్గది. ఆమె ఫరోరాజు కుమార్తె దగ్గరకు వెళ్ళి ఆ మగబిడ్డను చూసుకోవడానికి ఒక దాదిని తీసుకొని వస్తానని చెప్పడానికి వెనకాడలేదు. ఆ విధంగా మోషేను కాపాడడంలో ఆమె విజయం సాధించింది.

ఎఱ్ఱ సముద్రం దాటిన తరువాత మిర్యాము దేవున్ని స్తుతించింది. అప్పుడు అహరోను సోదరి ప్రవక్త్రి మిర్యాము తంబూరను చేపట్టినది. స్త్రీలెల్లరు తంబూరలు ధరించి నాట్యము చేయుచు, ఆమెను అనుసరించిరి. ఆమె ఈ విధముగా పల్లవినందు కొని పాడినది. "ప్రభువును కీర్తింపుడు ఎందుకన, ఆయనకు మహా విజయము సిద్ధించినది ఆయన గుఱ్ఱములను, రౌతులను సముద్రమున కూలద్రోసెను.

(నిర్గమ 15:20-21) ఈ పాట చిన్నదైనప్పటికి యావే దేవుడు యిస్రాయేలీయుల మధ్య చేసిన ఆద్భుత కార్యమును వివరిస్తుంది.

మోషే యితియోపియా స్త్రీని పెండ్లియాడుట వలన మిర్యాము, అహరోను అతనిని విమర్శించిరి. "యావే మోషే ముఖముననే మాట్లాడేనా ఏమి? మా వలన మాటలాడలేదా!'' అనిరి. యావే వారి గొణుగుడు వినెను. (సంఖ్యా 12, 1-2). మిర్యాము, అహరోనులు మోషేపై మండి పడ్డారు. దేవుడు వారిద్దరిని కోపగించాడు. (సంఖ్యా 12, 4-9) దేవుని కోపం వలన మిర్యాము కుష్టు రోగి అయింది. అహరోనుకు మాత్రం ఏమి జరగలేదు. అంతట, ప్రభువు అదృశ్యుడయ్యెను. పిమ్మట మేఘము గుడారము మీది నుండి లేచిపోవగనే, అదిగో మిర్యాము కుష్ఠరోగి అయ్యెను. ఆమె శరీరము మంచువలె తెల్లగానయ్యెను. అహరోను మిర్యాము వైపు చూడగా, ఆమెకు కుష్ఠువ్యాధి సోకి యుండెను (సంఖ్యా 12, 9-10) మిర్యాము, అహరోను ఇద్దరు తప్పుచేసినప్పటికి దేవుడు మిర్యామును మాత్రమే శిక్షించాడు. ఎందుకు? అన్న ప్రశ్నకు పరిశుద్ధ గ్రంథము జవాబు ఇవ్వడం లేదు. ఈ ప్రశ్నకు జవాబును దేవుడే మనకు ఇవ్వాలి.

మిర్యాము, అహరోనులను పరస్పరం పోల్చి చూసినప్పుడు అహరోనుకు శిక్షపడకపోవడం పక్షపాతం అని మనకు అనిపిస్తుంది. కానీ, అంత మాత్రాన మిర్యాము తప్పు చేయలేదు అని అనుకోవడానికి వీలులేదు. మిర్యాము మోషేపై తిరుగుబాటు చేసి తప్పుచేసింది. మిర్యాము తిరుగు బాటు చేసింది మోషేపై కాదు, యిస్రాయేలు ప్రజలందరికి నాయకునిగా మోషేని నియమించిన దేవునిపైననే తిరుగుబాటు చేసింది.

అందరికి ఆదర్శంగా నిలువ వలసిన మిర్యాము అందరి ముందు దోషిగా నిలబడింది. మోషేపై తిరుగుబాటు చేసిన వారందరికి శిక్ష తథ్యం అని దేవుడు ఈ సంఘటన ద్వారా నిరూపించాడు.

మిర్యాము కొరకు మోషే "ప్రభూ! ఈమెకు స్వస్థత దయచేయుము" అని ప్రార్థించాడు. (సంఖ్యా 12,13) మిర్యామును శిబిరము నుండి ఏడు రోజుల పాటు వెళ్ళగొట్టారు. కానీ ఆమె శిబిరంలోనికి తిరిగి వచ్చేంత వరకు యిస్రాయేలీయులు ఆ స్థలాన్ని విడిచివెళ్ళలేదు. ఇది మిర్యాముపై వారి కున్న గౌరవాన్ని తెలుపుతుంది. ఈ సంఘటన తర్వాత మిర్యాము గురించిన తదుపరి ప్రస్తావన ఆమె మరణానికి సంబంధించింది. "యిస్రాయేలు సమాజము మొదటి నెలలో, సీను ఎడారి చేరి, కాదేషున శిబిరము పన్నెను. అక్కడ మిర్యాము చనిపోగా, యిస్రాయేలీయలు అమెను పాతిపెట్టిరి." (సంఖ్యా 20,1)

మిర్యాము జీవితం మనకు నేర్పించే సత్యం ఒకటుంది. బాలుడైన మోషేను మరణం నుండి కాపాడిన ఈ మిర్యామే మోషేపై తిరుగుబాటు చేసినందుకు శిక్షను అనుభవించవలసి వచ్చింది. దేవుడు చేసిన అద్భుత కార్యాలకు గాను దేవుని స్తుతించిన మిర్యాము దేవుని క్రమశిక్షణకు గురి కావలసి వచ్చింది. మిర్యాము శిక్షకు ఒక కారణం అయిన మోషే కూడా దేవుడు వాగ్దానం చేసిన కానాను దేశంలో అడుగు పెట్టలేదు. మోషేపై తిరుగుబాటు చేసిన అహరోను, మిర్యాములకు కూడా ఆ భాగ్యం దక్కలేదు. దేవునిపై తిరుగుబాటు చేసిన వారందరికి ఇదే ఒక గుణపాఠం. ఆమెన్.

# శుభవచనం బైబిల్ క్విజ్

**సీరాపుత్రుడైన యేసు జ్ఞానగ్రంథము 26 - 51 అధ్యాయాలు**

పేరు ............................ఇంటి పేరు........................విచారణ ............................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** ఫోన్ నెంబర్.................................

1)...................................., ........................................., అనునవి ఘోరమైనవి.

2)...................................................... అని ఎవడైన అనవచ్చును.

3)..................................................... మంచి పేరు అతనికి ముందుగా నడుచును.

4) స్త్రీ ...................................... మృదువుగా మాటాలాడగల్గినచో ఆమె భర్త .............................

5)............................................................... వలన విశ్వము పుట్టినది.

6) అతనికి ............................................................... మహిమను దయచేసెను.

7) నేను ................................................... చెవి యొగ్గగనే అది నాకు దొరకెను.

8) నరుడు ............................................ లొంగడేని వాని ఇల్లు వాని మీదనే కూలిపడును.

9)................................................ స్మరించుకొని పొగరు వాని మీద కోపము మానుకొనును.

10) ............................... కలిగించిన కలను నమ్మవచ్చును. కాని వట్టికలను ........................ రాదు.

11) విచారము వలన నీ .................................................... చెడును.

12) ఉదారముగా దానము చేయువాడు ............................................ బడయును.

13) ఇంద్రధనుస్సును చూచి ........................................................ కొనియాడుము.

14) దినమునకు రెండు సారులు ప్రభువునకు ........................................ అర్పింపబడును.

15) ప్రభువు ..................................................................... అంతయు మంచిదే.

16) కాని అతని .............................................................. శాశ్వతముగా నిల్చును.

17) సృష్టిలో ............................................. కంటె ...................................... దేదియు లేదు.

18) చేతి నిండ పనిలేనిచో వాడు ..................................................... నాశించును.

19) .................................................. నుండి వైదొలగినచో ప్రభువు సంతసించును.

20) ఆ ................................................. కుటుంబములు కలకాలము నిల్చును.

21) విశ్వసనీయుడు గనుక ప్రజలతనిని ................................................ గణించిరి.

22) సమస్తమును సృజించిన ...................................................... కొనియాడుడు.

23) .................................................. నెలకొల్పినందుకు గాను ప్రజలు నిన్ను ప్రేమించిరి.

24) ప్రేమగల తండ్రి తన ................................................. తరచుగా శిక్షించును.


25) పొగరుబోతు ..................................................... కుక్కతో సమానము.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ సెప్టెంబరు నెల 20వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: యెషయా గ్రంథము 1- 22 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

చిన్నారులమైన మనమంటే యేసు ప్రభువుకు ఎంతో ఇష్టం. యేసు ప్రభు తన చిన్నతనంలో తల్లిదండ్రులకు విధేయుడై జీవించాడు. తనకు అప్పజెప్పబడిన పనులను సక్రమంగా నెరవేర్చాడు. అందరికి ఇష్టమైన వ్యక్తిగా ఎదిగాడు. (లూకా 2,52) మనం కూడా మంచిగా చదువుకుందాం, ఆడుకుందాం. తల్లిదండ్రులకు లోబడి ఇంటి పనుల్లో వారికి సహాయం చేద్దాం. మనకు వీలైనంతగా ఇతరులకు సహాయపడుదాం. వీటన్నిటిని తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.




**పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ సెప్టెంబరు నెల 20వ తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

**"చిన్న బిడ్డలను నా యొద్దకు రానిండు... అట్టి వారిదే పరలోకరాజ్యము" (మత్తయి 19,14)**

**"యేసు జ్ఞానమందును, ప్రాయమందును వర్థిల్లుచు దేవుని అనుగ్రహమును ప్రజల ఆదరాభిమానములను పొందుచుండెను" (లూకా 2,52).**

బాలయేసులాగా జ్ఞానములోను, ప్రాయములోను, మంచితనములోను వర్థిల్లాలని మీరు ఇష్టపడుతున్నారా? మన ఆది తల్లిదండ్రులు ఆదాము ఏవలకు ఇద్దరు కుమారులు, కయీను-హెబెలు. హెబెలు గొఱ్ఱెల కాపరి, కాయీను సేద్యగాడు, రైతు. ఒకరోజు వీరిద్దరు దేవునికి కానుకలు అర్పించారు. ప్రభువు హేబేలును అతని కానుకను స్వీకరించాడు. హేబేలు అత్యున్నతమైనది, తనకిష్టమైనది దేవునికిచ్చాడు. అందరి మెప్పు పొందాలంటే, దేవుని అనుగ్రహం కావాలంటే మంచి పనులు చేయాలి.

మంచి పనులు మనల్ని ఇతరులకు ఆశీర్వాదంగా మారుస్తాయి. చెడ్డ పనులు మనల్ని శాపానికి గురి చేస్తాయి. దేవుని కోపానికి గురిచేస్తాయి. పిల్లలూ! ఇప్పుడు కూడా హేబేలును అత్యుత్తమ బలి సమర్పించిన వానిగా తరతరాలు జ్ఞాపకం చేసుకుంటున్నాయి. మిమ్మల్ని కూడా దేవుడు, ప్రజలు ఆదరాభిమానములతో చూడాలంటే ప్రేమతో అత్యున్నతమైనది దేవునికి, ఇతరులకు ఇవ్వడం నేర్చుకోవాలి.

"బాలయేసువా, నీలాగే జ్ఞానమందును, దైవానుగ్రహమందును ఎదిగే లాగా నన్ను అనుగ్రహించు" అని ప్రతిరోజు పదిసార్లు చెబుదామా. బాలయేసు మీకు ఒక మంచి స్నేహితుడై మీ చేయి పట్టుకొని నడిపించుతారు. అపుడు మనం అసలైన సిసలైన యేసయ్య బాలసైన్యంగా ఎదుగుతాం.

**"మంచికాపరి మా యేసయ్యా -నన్ను బ్రోచే నా యేసయ్య**
**నీ సన్నిధి ప్రాణమయ్య**
**నీ మంచి బాటలో నన్ను నడుపుమయ్యా**
**యేసు నాథా నీవే నాకు నిత్య నేస్తము**
**యేసు నాథా నీవే నా నిత్య సంతోషం"**



# యవ్వనుడా! వేటి కొరకు నీవు జీవిస్తావో అవి నీకు రక్షణను ప్రసాదించలేవు

**(గత సంచిక తరువాయి భాగం)**

గత సంచికలో యేసు ప్రభు వద్దకు వచ్చిన ధనికుడైన యువకుని గూర్చి కొద్దిగా ధ్యానించాము. ఈ సంచికలో ఇంకా కొద్దిగా అతని గూర్చి, అతనికి యేసు ప్రభువు ఇచ్చిన జవాబును గూర్చి ధ్యానిద్దాం.

యేసు అతని వంక ప్రేమతో చూచి "నీవు చేయవలసినది ఇంకొకటి ఉన్నది. నీవు వెళ్లి నీకు ఉన్నదంతయు వెచ్చించి, పేదలకు దానము చేయుము. పిమ్మట వచ్చి నన్ను అనుసరింపుము. పరలోకమందు నీకు ధనము చేకూరును" (మార్కు 10.21) అని అన్నాడు. ప్రభువు ప్రేమతో ఆ యువకునితో ఈ విధంగా అన్నారు. ఇలా చేయడం ఆ యువకునికి నిజంగా క్షేమకరం అని యేసుకు తెలుసు.

యువకుని సమస్తాన్ని ప్రభువు అడగడం న్యాయమని తోస్తుందా? యేసు ప్రభువు ఆ యువకుని హృదయంలోనికి చూచి, అతడు దేవున్ని ప్రేమించే దానికంటె తన డబ్బునే ఎక్కువగా ప్రేమించినట్టు గ్రహించగలిగారు. అతనికి, రక్షణకు మధ్య అడ్డుగోడగా నిలిచింది అతని ధనమే. అందుకే ఆయన దాన్ని వాని యొద్ద నుండి అడిగారు. ఆ యువకుడు పొందిన దానంతటితో పోల్చితే యేసు ప్రభువు అడిగింది ఎక్కువ కాదు.

మనకు కలిగిన యావత్తుతో దేవుని ప్రేమించుమని యేసు ప్రభు అంటున్నారు (మత్తయి 22,37). దేవుని రాజ్యాన్ని మనము మొదట వెదకాలి. (మత్తయి 6,33). నీ తల్లిదండ్రుల కంటె, భార్య

భర్తకంటె, పిల్లలు, భూములు, డబ్బు, సొంత ప్రాణం కంటే మనం ప్రభువును ఎక్కువగా ప్రేమించాలి. (లూకా 14,26-27, 33). “ఇక జీవించునది నేను కాదు. క్రీస్తే నా యందు జీవించుచున్నాడు. నన్ను ప్రేమించి నా కొరకై ప్రాణత్యాగము చేసిన దేవుని పుత్రుని యందలి విశ్వాసము చేతనే ఇప్పుడు నేను శరీరమందలి ఈ జీవితమును గడుపుచున్నాను (గలతీ 2,20). “మనము జీవించినను ప్రభువు కొరకే జీవించుచున్నాము, మరణించినను ప్రభువు కొరకే మరణించుచున్నాము. కనుక జీవించినను, మరణించినను మనము ప్రభువునకు చెందిన వారమే” (రోమీ 14,8). “ఎందుకనగా నాకు జీవించడం క్రీస్తు, మరణించడం లాభం” (ఫిలిప్పీ 1,21). ఈ వాక్యాల ద్వారా పునీత పౌలు గారు మనకు కనువిప్పును కలుగజేస్తున్నారు. “ఇతరుల కంటె నిన్ను అధికునిగ పరిగణించునదెవరు? దేవుని నుంచి పొందనిది నీవద్ద ఏమైన ఉన్నదా? మరి ఈ విధముగా పొందినదైతే నీకు ఉన్నది దేవుడు ఇచ్చిన దానము కాదని నీవు ఎట్లు గర్వింపగలవు? (1 కొరింతీ 4,7) అని పౌలు గారు హెచ్చరిస్తున్నారు.

కాబట్టి ఆ యౌవన ధనిక అధికారిని అడిగినది ఏమాత్రమైన ఎక్కువైయుంటుందా? లేదు. దేవుడు ఇచ్చిన వాటికి దేవుని కంటే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం సమంజసమా? అవి మనకు నిత్య జీవాన్ని ప్రసాదిస్తాయా? అవి మనలను రక్షిస్తాయా? ఆ యవ్వనుడు వేటి కొరకు జీవిస్తున్నాడో అవి ఆయనకు భౌతికంగా పనికి వస్తాయి. కాని అవి తనను పరలోక రాజ్యం చేర్చలేవు అని అతను గ్రహించలేకపోయాడు. ఆ యౌవనుడు యేసు చెప్పిన దానిని అంగీకరించలేదు. “ఆ యువకుడు అధిక సంపద గలవాడగుటచే ఈ మాట విని బాధతో వెళ్ళిపోయెను” (మత్తయి 19,22). మరి తన కొరకు సమస్తాన్ని వదులుకోమనే క్రీస్తు పిలుపుకు మన స్పందన ఏమిటి? సంపూర్ణ సమర్పణతో ఆయనవైపు మరలుదామా? లేక ఆ యౌవ్వనునివలె వెళ్ళిపోదామా? అది మన నిర్ణయం.

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త


2021 జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభించాము.
మే, జూన్ నెలలలో మాసపత్రిక ప్రచురింపబడలేదు.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.
2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/-లు, రెండవ బహుమతి రూ॥ 8,000/-లు, మూడవ బహుమతి రూ. 6,000/- సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# బైబిల్ దృశ్యమాలిక


యోసేపు ఫరో చక్రవర్తి దగ్గరకు తెచ్చారు.
నాకు రెండు కలలు వచ్చాయి. వాటి అర్థం చెప్పగలవా?
!!!
!
దేవుడు కలల ద్వారా జరగబోయే సంగతులు తెలియ జేస్తాడు
ఒక నది ఒడ్డున ఏడు బలిసిన ఆవులు ఉన్నాయి. నదిలో నుండి వచ్చిన ఏడు బక్కటి ఆవులు బలిసిన ఆవుల్ని తిన్నాయి.


నాకు మరో కల కూడా వచ్చింది.


ఏడు మంచి కంకుల్ని ఏడు తాలు కంకులు మింగాయి
ఐగుప్తులో ఏం జరుగబోతుందో దేవుడు సూచించాడు. ఏడు బలిసిన ఆవులు 7 సంవత్సరాలకు గుర్తు. 7 సంవత్సరాలు పంటలు విపరీతంగా పండుతాయి. 7 సంవత్సరాలు కరువు వస్తుంది.
!!

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**సీరాపుత్రుడైన యేసు జ్ఞానగ్రంథము 1-25 అధ్యాయాలు**

1) భాగ్యము (25,11)

2) పవిత్రమైన, ప్రభువును (24,10)

3) కరుణామయ, ప్రశస్త, శ్రేష్ఠమైనవి (18,17)

4) చెడ్డను, చెడ్డవారుగనే (11,16)

5) దేవుని, పాపము (1,21)

6) విజ్ఞానమును, జీవమునే (4,12)

7) కోపిష్ఠి (8,16)

8) దేవుడు, నరుడు (10,7)

9) ప్రభువును (13,14)

10) జ్ఞానము (17,11)

11) ప్రభువు (23,9)

12) ప్రభువును (2,3)

13) దైవశాపమునకు (3,16)

14) ఖ్యాతియు, అపఖ్యాతి కూడ (5,13)

15) స్నేహితుడు (6,14)

16) విజ్ఞాన వృక్షపు (14,26)

17) అపార కృప (16,14)

18) విజ్ఞానము (15,18)

19) బట్టలు, నవ్వు, నడక (19,30)

20) విజ్ఞానసూక్తిని (21,15)

21) అబద్ధములాడు, దొంగ (20,25)

22) ఇసుక, ఉప్పు, ఇనుము (22,15)

23) అనంత కీర్తి (25,6)

24) సమసిపోనిమ్ము (19,10)

25) నంగీకరింపని (21,6)

**వచ్చే నెల పాఠ్యాంశం: యెషయా 1- 22 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswaramadilabad@gmail.com